BHARATH SAMACHAR DIGITAL

18, నవంబర్ 2025, మంగళవారం భారత్ సమాచార్

లంచం తీసుకుంటూ పట్టుబడిన డిప్యూటీ తహశీల్దార్



భారత్ సమాచార్.నెట్, భద్రాద్రి కొత్తగూడెం: ఇల్లందు మండలంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) సంచలనం సృష్టించింది. రేషన్ డీలర్‌పై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.30వేలు లంచం డిమాండ్ చేసిన డిప్యూటీ తహశీల్దార్ యాకూబ్ పాషాను అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. లంచాన్ని డీలర్ల సంఘం అధ్యక్షుడి ద్వారా తీసుకుంటుండగా, గిరిజన సాంకేతిక సహాయకుడు విజయ్ కుమార్‌తో పాటు యాకూబ్ పాషాను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. స్టాక్ లేనందుకు, పని వేళల్లో షాపు మూసివేసినందుకు చర్యలు తీసుకోకుండా ఉండేందుకు యాకూబ్ పాషా ఈ లంచం డిమాండ్ చేసినట్లు ఏసీబీ వర్గాలు తెలిపాయి.

© 2025 Bharath Samachar